- TG RERA imposed a ₹25 lakh penalty on M/s Sanali IT Parks for violations of Sections 3 and 4 of the RERA Act, directing payment within 30 days. The Authority directed the respondents to immediately stop advertising, marketing, booking and selling units in the unregistered SANALI THE EDGE project at Manchirevula until RERA registration is obtained.

- Telangana RERA directed M/s Sri Aditya Squares to refund ₹17 lakh, along with applicable interest, due to delays in project construction and the promoter's failure to refund the amount despite the homebuyer's cancellation request and the promoter's assurance to initiate repayment.

- Telangana RERA directed M/s Tripura Constructions to refund ₹41.85 lakh, along with applicable interest, for failing to obtain the necessary statutory approvals, commence construction and deliver possession of the flat within a reasonable period, despite collecting substantial payments from the homebuyer.

- Telangana RERA directed M/s Vasavi Realtors LLP to pay 10.85% annual interest on ₹49.50 lakh paid by the homebuyer, from 7 February 2025 until actual possession, due to the delay in completing the project and handing over the flat as agreed.

- Telangana RERA directed M/s SVM Aditya Homes to refund ₹27.16 lakh, along with applicable interest, for failing to obtain the required HMDA approvals, commence and complete the project, and fulfil its contractual obligations despite collecting money from the homebuyer.

- Immediate handover of flat ordered**:** TG RERA directed M/s Arine Infraa to hand over possession of Flat No. 502 in the ARINE Emerald project at Miyapur, rejecting the promoter's claim of ₹6.58 lakh in outstanding charges as unsupported by the sale agreement and registered sale deed.

- Telangana RERA directed M/s BVR Infra Developers Pvt. Ltd. to refund ₹7 lakh, along with applicable interest, for failing to complete the plot registration and hand over possession as agreed. The promoter also failed to honour its commitment to refund the amount, despite issuing repayment cheques.

- Telangana RERA directed M/s Bhuvanteza Infra projects Pvt. Ltd. to refund ₹26 lakh, along with applicable interest, after finding that the promoter had abandoned the project and failed to undertake construction or deliver possession despite collecting substantial advance payments from the homebuyers.

TG RERA cautioned the promoters that failure to comply with its directions would attract penalties under Section 63 of the RERA Act.

- రెరా చట్టం, 2016లోని సెక్షన్లు 3, 4 నిబంధనలను ఉల్లంఘించినందుకు సనాలి ఐటీ పార్క్స్ సంస్థకు తెలంగాణ రెరా రూ.25 లక్షల జరిమానా విధించింది. ఈ మొత్తాన్ని 30 రోజుల్లోగా చెల్లించాలని ఆదేశించింది. మంచిరేవులలోని రెరా నమోదు లేని 'సనాలి ది ఎడ్జ్' ప్రాజెక్టుకు సంబంధించి ప్రకటనలు, ప్రచారం, బుకింగ్‌లు, విక్రయాలను తక్షణమే నిలిపివేయాలని, రెరా నమోదు పొందే వరకు ఎలాంటి విక్రయ కార్యకలాపాలు చేపట్టరాదని స్పష్టం చేసింది.
- ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం జరగడం, కొనుగోలుదారు బుకింగ్‌ను రద్దు చేసుకున్నప్పటికీ, నగదు తిరిగి చెల్లిస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడంతో శ్రీ ఆదిత్య స్క్వేర్స్ సంస్థకు తెలంగాణ రెరా కీలక ఆదేశాలు జారీ చేసింది. కొనుగోలుదారు చెల్లించిన రూ.17 లక్షలను వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని ఆదేశించింది.
- కొనుగోలుదారు నుంచి భారీ మొత్తంలో నగదు వసూలు చేసినప్పటికీ, నిర్మాణ పనులు ప్రారంభించక పోవడం, నిర్ణీత వ్యవధిలో ఫ్లాట్‌ను అప్పగించక పోవడంతో త్రిపుర కన్ స్ట్రక్షన్స్ సంస్థకు తెలంగాణ రెరా ఆదేశాలు జారీ చేసింది. కొనుగోలుదారు చెల్లించిన రూ.41.85 లక్షలను వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని స్పష్టం చేసింది.
- ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం కారణంగా ఒప్పందం ప్రకారం ఫ్లాట్‌ను కొనుగోలుదారుకు సకాలంలో అప్పగించక పోవడంతో వాసవి రియల్టర్స్ ఎల్ఎల్‌పీ సంస్థకు తెలంగాణ రెరా కీలక ఆదేశాలు జారీ చేసింది. కొనుగోలుదారు చెల్లించిన రూ.49.50 లక్షలపై 2025 ఫిబ్రవరి 7 నుంచి ఫ్లాట్‌ను అప్పగించే వరకు సంవత్సరానికి 10.85 శాతం వడ్డీ చెల్లించాలని ఆదేశించింది.
- కొనుగోలుదారు నుంచి నగదు వసూలు చేసినప్పటికీ, ప్రాజెక్టు నిర్మాణం చేపట్టకపోవడం, ఒప్పందం ప్రకారం ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడంతో ఎస్‌వీఎం ఆదిత్య హోమ్స్ సంస్థకు తెలంగాణ రెరా ఆదేశాలు జారీ చేసింది. కొనుగోలుదారు చెల్లించిన రూ.27.16 లక్షలను వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని ఆదేశించింది.
- మియాపూర్‌లోని అరైన్ ఎమరాల్డ్ ప్రాజెక్టులో ఫ్లాట్ నంబర్ 502ను కొనుగోలుదారుకు తక్షణమే అప్పగించాలని అరైన్ ఇన్‌ఫ్రా సంస్థను తెలంగాణ రెరా ఆదేశించింది. కొనుగోలుదారు రూ.6.58 లక్షల బకాయిలు చెల్లించాల్సి ఉందంటూ నిర్మాణ సంస్థ చేసిన వాదనను అథారిటీ తిరస్కరించింది. ఆ మొత్తాన్ని చెల్లించాల్సిన బాధ్యత కొనుగోలుదారుపై ఉందని నిరూపించే ఆధారాలు విక్రయ ఒప్పందంలో గానీ, రిజిస్టర్డ్ సేల్ డీడ్‌లో గానీ లేవని స్పష్టం చేసింది.
- ఒప్పందం ప్రకారం ప్లాట్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయకపోవడం, కొనుగోలుదారుకు స్థలాన్ని అప్పగించక పోవడం, నగదు తిరిగి చెల్లిస్తామని చెక్కులు జారీ చేసినప్పటికీ చెల్లించకపోవడంతో బీవీఆర్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు తెలంగాణ రెరా ఆదేశాలు జారీ చేసింది. కొనుగోలుదారు చెల్లించిన రూ.7 లక్షలను వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని ఆదేశించింది.
- ఇంటి కొనుగోలుదారుల నుంచి భారీ మొత్తంలో అడ్వాన్స్‌లు వసూలు చేసినప్పటికీ, ప్రాజెక్టు నిర్మాణం చేపట్టకుండా పూర్తిగా నిలిపివేయడం, ఒప్పందం ప్రకారం ఫ్లాట్‌లను అప్పగించక పోవడాన్ని తెలంగాణ రెరా తీవ్రంగా పరిగణించింది. ఈ నేపథ్యంలో భువంతేజ ఇన్‌ఫ్రాప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కొనుగోలుదారులకు రూ.26 లక్షలను వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని ఆదేశించింది.

తెలంగాణ రెరా జారీ చేసిన ఆదేశాలను పాటించడంలో విఫలమైతే, రెరా చట్టం, 2016లోని సెక్షన్ 63 ప్రకారం అదనపు జరిమానాలు విధించాల్సి వస్తుందని సంబంధిత నిర్మాణ సంస్థలను అథారిటీ హెచ్చరించింది.